రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలుకుదాం



మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన కార్యక్రమంలో భాగంగా బోయినపల్లిలోని గాంధీయన్ ఐడియాలజీ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించే సదస్సుకు రాహుల్ గాంధీ హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలుకుదామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీ స్వాగత కార్యక్రమానికి సంబంధించి విషయమై సోమవారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, ఎస్.వి.కృష్ణప్రసాద్, యోగేశ్వర్‌రెడ్డి, సదాశివుడు, నర్సింహాయాదవ్, శ్రీపాల్‌రెడ్డి, సత్యనారాయణ, రవి, వేణుగోపాల్ యాదవ్, రమేష్ నాయక్, రాజశేఖర్, విద్యారెడ్డి, రజనీరావు, పుష్పలీల, గౌతమి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

నాగోలు: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎల్‌బీనగర్ జోన్–2 ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎల్‌బీనగర్‌లోని ట్రాఫిక్ చిల్డ్రన్ ట్రైనింగ్ పార్క్‌ను సోమవారం మన్సూరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ట్రాఫిక్ చిల్డ్రన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ గుర్తులను వివరించారు. చిన్నాపాటి బ్యాటరీ కారు ఏర్పాటు చేసి కారులో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ట్రాఫిక్



అవగాహన కల్పిస్తున్న డీసీపీ శ్రీనివాసులు

నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఐ సీఐ అర్జున్, ఏఎస్ఐ సోమనాథ్, హీరో మోటో కార్ప్ నిర్వాహకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలి

వనస్థలిపురం: వనస్థలిపురం ఎన్జీవోస్‌కాలనీలో శిథిలావస్థలో ఉన్న శాఖా గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని తెలంగాణ అధ్యయన వేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సోమవారం వారు గ్రంథాలయాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడారు. 33 ఏళ్ల క్రితం రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన గ్రంథాలయం నేటికీ అలాగే కొనసాగుతోందని, పైకప్పు సిమెంట్ రేకులు పగిలి వర్షాలకు నీరు లోపలికి వచ్చి పుస్తకాలు పాడైపోతున్నాయన్నారు. కుర్చీలు, టేబుళ్లు లేక పాఠకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హౌసింగ్ సొసైటీ వారు గ్రంథాలయం కోసం 400 గజాల స్థలం ఇచ్చినా నూతన భవన నిర్మాణం చేపట్టడం లేదని ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో భగవంతరెడ్డి, బీజీఎం.రెడ్డి, అనసూయ, సాయి కుమార్, జగన్మోహన్, బుచ్చిరెడ్డి, గోవర్ధన్, బ్రహ్మచారి, భాస్కర్‌రాజు పాల్గొన్నారు.



గ్రంథాలయం వద్ద మాట్లాడుతున్న ప్రతినిధులు

పనుల పరిశీలన

ఎల్‌బీనగర్: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధి చైతన్యనగర్ కాలనీలో జరుగుతున్న నూతన రోడ్డు పనులను సోమవారం ఆయన డీఈ దామోదర్‌రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికులు, వాహదారులకు ఇబ్బంది తలెత్తకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యకమంలో కాలనీ అధ్యక్షులు జలందర్‌రెడ్డి, నాయకులు భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి గోద సమేత వేంకటేశ్వర స్వామి, విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ అంజనేమస్వామి, మహాగణపతి స్వామి దేవాలయ వార్షికోత్సవంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జీఎస్ఎన్ మూర్తి, రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, రామయ్య, కిరణ్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

బాలల సదనాన్ని సందర్శించిన కలెక్టర్



కలెక్టర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న మీర్జాఅలీబేగ్

సైదాబాద్: సైదాబాద్ జైల్‌గార్డెన్‌లోని ప్రభుత్వ బాలల సదనాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సోమవారం ఉదయం సదనానికి చేరుకున్న ఆయన అక్కడి వీధి బాలల వసతి గృహం, ప్రభుత్వ బాలల సదనాన్ని సందర్శించి జువైనల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మీర్జాఅలీబేగ్‌తో మాట్లాడారు. సదనంలోని బాలలతో ముచ్చటించి వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఇటీవల రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో రాణించిన సదనం బాలలను అభినందించారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

చైతన్యపురి: సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య పాల్గొని డ్రగ్స్‌తో తలెత్తే అనర్థాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మయ్య, స్టేషన్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏసీపీ కృష్ణయ్య

మలక్‌పేట ఓటర్లు 3,19,554



రాజకీయ నాయకులతో సమావేశమైన అధికారులు

చాదర్‌ఘాట్: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు పూర్తిచేసిన అధికారులు గత నెల 29న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. ముసాయిదా జాబితా ప్రకారం మలక్‌పేట నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,19,554 ఉండగా పురుషులు 1,60,990, మహిళలు 1,58,552, ఇతరులు 12 మంది ఉన్నారు. మొత్తం 300 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటరు జాబితాపై నవంబర్ 28 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. నూతన ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, తప్పుల సవరణ పోలింగ్ కేంద్రాల బదిలీలపై దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అందుకోసం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలపై చర్చించారు.

9, 10న ప్రత్యేక అవగాహన: డీసీ జయంత్

ఈ నెల 9, 10 తేదీల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీసీ పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌ఓలు పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంటారు. డిసెంబర్ 24 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జనవరి 6న ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తారన్నారు.





భౌభౌకు చెక్!

కార్పొరేటర్ చొరవతో 12 కుక్కల తరలింపు



ఎల్‌బీ నగర్ / మల

పిక్కలను కాదు..

గొంతును కొరుకుతున్నాయ్!

సాక్షిలో ప్రచురితమైన కథనం

సాక్షి ఎఫెక్ట్..

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవనగర్, శుభోదయ, దుర్గానగర్, కటకోనికుంట, ఎస్వీకాలనీల్లో వీధి కుక్కల స్వైర విహారంతో జనాలు బెంబేలెత్తేవారు. కుక్కల బెడద నుంచి కాపాడాలని పలుమార్లు సంబంధిత అధికారులు, సిబ్బందితో మొర పెట్టుకున్నా పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ సమస్యలపై సోమవారం 'పిక్కలను కాదు...గొంతును కొరుకుతున్నాయ్' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి స్పందించి ఆయా కాలనీల్లో పర్యటించారు. సంబంధిత సిబ్బందిని పిలిపించి సుమారు 12 వీధి కుక్కలను పశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. అనంతరం ఆయన కుక్క కాటు బాధిత చిన్నారులను పరామర్శించి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోనే కాలనీలలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు కాలనీలలో తిరిగే కుక్కలను పరిశీలించి బంధించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సాక్షి, కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు యాదగిరిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, వెంకటేష్, సందీప్, కృష్ణ, ప్రదీప్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



చిన్నారి వినేష్‌ను పరామర్శిస్తున్న వంగ మధుసూదన్‌రెడ్డి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతు కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

ఎస్‌బీహెచ్ కాలనీ, భవానీనగర్, హనుమాన్ టెంపుల్, మనోరమ ఐటీఐ, విద్యుత్‌నగర్, కుమారస్వామి టెంపుల్, వాంబే కాలనీ, భవానీమాత టెంపుల్, ద్వారకా నివాస్, అల్మారీ ఖార్కానా, సంతోష్‌నగర్, ఎంఐజీ హెచ్, సంతోష్‌నగర్ 2నెంబర్ గల్లీ, సంతోష్‌నగర్ కాలనీ, ఎస్ఎన్ఆర్ పీఎస్.

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

గణేష్ టెంపుల్, సలీంనగర్, హీరోహోండా షోరూం బ్యాక్‌సైడ్, రామచంద్రా ఐటీఐ. ఇంద్రసేనారెడ్డి పీటీ, శ్రీపురం కాలనీ రోడ్, ఓల్డ్ అండ్ న్యూ సంతోష్‌నగర్, ఒవైసీనగర్, హస్నాబాద్, రాయల్ సీ హోటల్, సన టీ పాయింట్, సరళాదేవి నగర్, కెనెరా బ్యాంక్, తర్కారీ పీటీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారుల సహకరించాలన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.31, వంకాయ రూ.50, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.33, క్యారెట్ రూ.80, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.40, గోకరకాయ రూ.55, దోసకాయ రూ.35, సొరకాయ రూ15, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.95, చామగడ్డ రూ.40, బీట్‌రూట్ రూ.50, కీర రూ.17, బీన్స్ రూ.75, క్యాప్సికమ్ రూ.80. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.


14 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

నాగోలు: బ్యాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 16 వరకు నాగోలులో బ్యాడ్మింటన్ అండర్– 11,13 సింగిల్స్ డబుల్స్ విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం నాగోలులోని తన నివాసంలో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ.1.50 లక్షల చెక్కును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చాదర్‌ఘాట్: బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న పలువురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రవిరాజా తెలిపారు. ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ రిలయన్స్ డిజిటల్ పక్కన ఖాళీ స్థలంలో ఐదుగురు పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు సౌత్‌జోన్ డీసీపీ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు.

వ్యక్తి అదృశ్యం



నరేందర్

లింగోజిగూడ: భార్యతో గొడవపడి ఓ వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నిరుడు నరేందర్ ఉష ప్రేమ వివాహం చేసుకుని హయత్‌నగర్‌లోని సుబోదయ కాలనీలో ఉంటున్నారు. గత నెల 20న ఇద్దరి నడుమ గొడవ జరగడంతో నరేందర్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు. తర్వాత రోజు ఫోన్ చేస్తే ఉద్యోగం కోసం వెళ్తున్నానని చెప్పి పెట్టేశాడు. అనంతరం ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తోంది. బంధువులు, స్నేహితులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వాములవ్వాలి

హస్తినాపురం: డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వాములు కావాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధి హనుమాన్‌నగర్‌కాలనీలో రూ.80 లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కార్పొరేటర్ వెంట ఏఈ మల్లికార్జున్‌గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీవాసులు శ్రీకాంత్ రెడ్డి, గంధం శ్రీనివాస్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న సుజాతనాయక్

రూ. 5 కోట్లతో రోడ్ల నిర్మాణాలు

చాదర్‌ఘాట్: ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లో రూ. 5 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించామని ఎంఐఎం పార్టీ డివిజన్ అధ్యక్షుడు షఫీయుద్దీన్ తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే బలాల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్‌లోని హౌసింగ్‌బోర్డు కాలనీ, మదినా కాలనీ, రేస్‌కోర్స్ రోడ్, పోచమ్మ టెంపుల్, వాహెద్‌నగర్, గోల్నాక బ్రిడ్జి, అఫ్జల్‌నగర్, మహబూబ్‌మాన్షన్ గంజి రోడ్ల పనులు ప్రారంభం అయ్యాయన్నారు.

చెట్టు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

హస్తినాపురం: హస్తినాపురం నాగార్జునసాగర్‌రోడ్డులోని పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ చెట్టును తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ సోషియో కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిటీ సెక్రటరీ సన్ని హెరాక్లియస్ డిమాండ్ చేశారు. కాలనీలో ఏపుగా పెరిగిన చెట్టును సగం నరికివేయగా అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా జరిమానా విధించారన్నారు. మళ్లీ ఆ చెట్టును పూర్తిగా తొలగించారని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

శివారు కాలనీలలో వసతులు కల్పించాలి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శివారు కాలనీలైన బృందావన్ మేడోస్, శ్రీనివాసపురం కాలనీ, సౌభాగ్యనగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని సోమవారం మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. తమ కాలనీల్లో డ్రైనేజీ లేదని, రోడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో శశికాంత్, చిత్తరంజన్, విద్యారెడ్డి, సైదులు, వేణు ఉన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న వివిధ కాలనీలవాసులు

ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

చాదర్‌ఘాట్: ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై ఓల్డ్‌మలక్‌పేట నుంచి రెండు ఫిర్యాదులు వచ్చాయని మలక్‌పేట సర్కిల్–6 డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదు అందిన వెంటనే టౌన్‌ప్లానింగ్ అధికారులను విచారణ చేయాలని ఆదేశించినట్లు డీసీ తెలిపారు.

మెట్రో పార్కింగ్ ఫీజు వసూలుపై నిరసన

ఉప్పల్: మెట్రోస్టేషన్‌లలో బహిరంగంగా పార్కింగ్ ఫీజు వసూలుకు నిరసనగా యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సోమవారం నాగోల్ మెట్రో పార్కింగ్ స్థలం వద్ద చేపట్టిన నిరసనలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్. ప్రదీప్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ.. మెట్రో పార్కింగ్ స్టేషన్లలో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండానే ఫీజులు వసూలుచేయడం సరికాదన్నారు. ప్రభుత్వ స్థలంలో ఉచిత పార్కింగ్ వసతి కల్పించిన మెట్రో, ఎల్అండ్‌టీ సంస్థ నేడు అక్రమార్జనకు తెరలేపిందని వారు దుయ్యబట్టారు. నగరంలోని అన్ని మెట్రోస్టేషన్లలో పార్కింగ్ ఫీజుల వసూలు చేయడాన్ని ఎత్తివేయాలని, అన్ని మెట్రోపార్కింగ్ స్థలాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. వాహనాల పరిరక్షణ బాధ్యత ఫీజులు వసూలు చేసే సంస్థ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎం. రవి కుమార్, బీఎస్. కృష్ణ, నవీన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో నిర్వాహకులు

లింగోజిగూడ: డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ శ్రీ పంచముఖి అంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంత్ర, ధ్వజ ప్రతిష్ఠ నిర్వహించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బీరప్ప, రాములు, భిక్షపతి, జంగయ్య, ఐలయ్య, మల్లేష్, రమేష్, ఏకానందం పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఏసీపీ కాశిరెడ్డి

వనస్థలిపురం: క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యంతో పాటు ఐకమత్యాన్ని నేర్పుతాయని వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి అన్నారు. సోమవారం వనస్థలిపురంలో నారాయణ పాఠశాల విద్యార్థుల ఆటల పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. చదువుపై శ్రద్ధ చూపించినట్లు క్రీడా స్ఫూర్తితో ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. జీఎం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏ రంగంలోనైనా గెలుపు, ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ భవాని, కోఆర్డినేటర్లు గాయత్రీదేవి, శరత్‌బాబు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో డీజే స్పోర్ట్స్ హబ్‌లో కరాటే శిక్షణ తరగతులను చిలుక ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కరాటే పోటీలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటే విద్యార్థుల ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, శ్రీకాంత్, అరవింద్, కరాటే మాస్టర్ మహేష్, రాము, శివ, విప్లవ్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు వినతి

చైతన్యపురి: డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి సోమవారం జీహెచ్ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, వీధిదీపాలు, రహదారుల అభివృద్ధికి సహకరించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిలో కోరారు.



వినతిపత్రం ఇస్తున్న ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి

కేటీఆర్ పాదయాత్రకు మద్దతు

దిల్‌సుఖ్‌నగర్: త్వరలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేయబోయే పాదయాత్రకు సంపూర్ణ మద్దతు ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన అనంతరం ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. హైడ్రా పేరిట అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మూసీ ప్రక్షాళన పేరిట రూ.లక్ష కోట్లు దోచి ఢిల్లీకి పంపేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.



అరవింద్ శర్మ

కార్తీకమాసం.. పరమ పవిత్రం



కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని ఎల్‌బీనగర్‌లోని పలు శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని కార్తీక దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంక్‌కాలనీలోని ఉమా నాగలింగేశ్వరస్వామి, సహారాస్టేట్స్ కాలనీలోని లలితా నాగలింగేశ్వరస్వామి, నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీదుర్గాదేవి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.


–మన్సూరాబాద్




ఉమా నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో..



నాగోలు శ్రీసాయినగర్‌కాలనీలో..



కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్‌లోని లింగానికి జలాభిషేకం చేస్తున్న భక్తులు



సహారాస్టేట్స్‌కాలనీలోని లలితా నాగలింగేశ్వరస్వామికి పూజలు